క్లుప్తంగా

నేడు కోటబొమ్మాళి మండల సమావేశం

కోటబొమ్మాళి: మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఉదయం పది గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎచ్చెర్ల పద్మజ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సమావేశానికి సభ్యులు, వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

మంచినీటి సమస్య లేకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎంపీపీ మురళి

నరసన్నపేట: ఎండల తీవ్రత దృష్ట్యా మండలంలో మంచినీటి సమస్య లేకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి కోరారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడైన బోర్లను ఎప్పటికప్పుడు బాగు చేయాలన్నారు. దీనికి అవసరమైన పరికరాలు సిద్ధం చేశామన్నారు. అలాగే ఉపాధి వేతనదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పని ప్రదేశాల్లో టెంట్లు వేయాలని ఏపీవోను కోరారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా ఎటువంటి చర్చ లేకుండా సమావేశాన్ని ముగించారు. సభ్యులు సమస్యలు ఉంటే రాతపూర్వకంగా ఇవ్వాలని ఎంపీడీవో రామకృష్ణ సూచించారు.

ఐటీడీఏ పీవోను కలిసిన గిరిజన నాయకులు



పీవో శుభం బన్సల్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సంఘ నాయకులు

సారవకోట: కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సీతంపేట ఐటీడీఏ పీవో శుభం బన్సల్‌ను మండల గిరిజన నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. దీంట్లో ఆదివాసీ సంఘాల గిరిజన ఐక్యవేదిక ఎన్‌టీఎఫ్ నాయకులు చౌదరి లక్ష్మీనారాయణ, ఎన్టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.హేమలత, గిరిజన ఐక్యవేదిక సభ్యులు బెల్లకొల దండాశి, బి.తులసయ్య, బి.ఆనందరావు, జగన్ తదితరులున్నారు. మండలంలో ఉన్న పలు గిరిజన సమస్యలను పీవో దృష్టికి తీసుకెళ్లారు.

చేయూతనిచ్చి.. చేదోడుగా నిలిచి!



- చేతివృత్తిదారులకు అండగా జగనన్న చేదోడు పథకం
- ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున నాలుగేళ్లలో రూ.40 వేలు జమ
- జిల్లాలో 15,059 మందికి రూ.15.09 కోట్ల మేర లబ్ధి
- ఆనందంలో రజకులు, నాయీబ్రాహ్మణులు, టైలర్లు



పాతపట్నం: ఏళ్ల తరబడి ఆదరణకు నోచుకోని చేతి వృత్తిదారుల జీవితాల్లో రాష్ట్ర ప్రభుత్వం వెలుగులు నింపుతోంది. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు జగనన్న చేదోడు పథకం కింద రజకులు, నాయీ బ్రాహ్మణులు, టైలర్లకు ఏడాదికి రూ.10 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన సమయంలో రెండేళ్లు కరోనాతో వివిధ ప్రాంతాల్లో కర్ఫ్యూ, లాక్‌డౌన్‌తో జనజీవనం స్తంభించిన సందర్భంలోనూ నిరాటంకంగా సాయం అందిస్తూ ఆసరాగా నిలిచింది. 2020 జూన్ 10న జగనన్న చేదోడు పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతల్లో జిల్లాలో 15,059 మంది లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల్లో రూ.15,059 కోట్లు జమ చేసింది. రజకులు వారి కుల వృత్తికి అవసమైన డ్రమ్ములు, ఇస్త్రీ పెట్టెలు, బొగ్గులు తదితర సామగ్రి.. టైలర్లు, నాయీ బ్రాహ్మణులు వారికి అవసరమైన మెటీరియల్‌ను కొనుగోలు చేసి ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు.

కేటగిరీ	లబ్ధిదారులు	జమ చేసిన నిధులు
రజకులు	6,398	రూ.6,39,08.000
నాయీ బ్రాహ్మణులు	2,710	రూ.2.71,00.000
టైలర్లు	5,956	రూ.5,95,06,000

నియోజకవర్గాల వారీగా...

నియోజకవర్గం	లబ్ధిదారులు	జమ చేసిన నిధులు
ఆమదాలవలస	2,210	రూ.2,21,10,000
నరసన్నపేట	2,172	2,17,02,000
పలాస	1,340	1,34,00,000
ఇచ్ఛాపురం	1,610	1,61,00,000
ఎచ్చెర్ల	2,210	2,21,00,000
పాతపట్నం	1,590	1,59,00,000
టెక్కలి	1,808	1,80,08,000
శ్రీకాకుళం	2,235	2,23,05,000

పెట్టుబడి సమస్య తీరింది



గతంలో పండగ సమయంలో టైలరింగ్ సామగ్రి, ఇతర మిషనరీ కొనుగోలుకి పెట్టుబడి సమస్యలు ఉండేవి. అప్పులు తీసు కుని చేసే వాళ్లం. జగనన్న చేదోడుతో పెట్టుబడి సమస్య తీరింది. నాలుగేళ్ల ఏటా రూ.10 వేలు నా బ్యాంకు ఖాతాలో పడుతోంది.

– మీసాల సింహాచలం, టైలర్, చాపర గ్రామం, మెళియాపుట్టి మండలం

వృత్తికి ప్రాణం పోశారు



నేను పాతపట్నంలో సెలూన్ షాపు నడుపుతున్నారు. నాయీ బ్రాహ్మణులు వృత్తిని వీడి చాలా మంది ఇతర పనులకు వెళ్తున్నారు. ఇలాంటి సమయంలో నాలుగేళ్లుగా అందిస్తున్న చేదోడు సాయం ఎంతో మేలు చేస్తోంది.

– మల్లెడ మురళీ, సీతారాంపల్లి, పాతపట్నం మండలం

ఆనందంగా ఉంది..



పాతపట్నం బస్‌స్టాండ్ వద్ద లాండ్రీ షాపు పెట్టి జీవనం చేస్తున్నాను. రజకులకు మదుపులకు ఇబ్బంది లేకుండా సీఎం చూసుకుంటున్నారు. ఏడాదికి రూ.10 ఖాతాలో జమవుతున్నాయి.

–గొరుశెట్టి సోమేష్, శివశంకర్ కాలనీ–4, పాతపట్నం

● కూర్మనాథపురం రోడ్డుకు మహర్దశ



రాళ్లు తేలిన కూర్మనాథపురం రోడ్డు



నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డు

మండలంలోని కూర్మనాథపురం మండల కేంద్రానికి సుదూరంగా.. టెక్కలికి సమీపంలో ఉన్న గ్రామం. సరైన రోడ్డులేక ప్రజలు ఇబ్బంది పడేవారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ రోడ్డు నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారు. నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయించి ప్రారంభించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణానికి శిలాఫలకం వేసి శంకుస్థాపన చేసి చేతులు దులుపుకున్నారు. కానీ వైఎస్సార్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత తెంబూరు, టెక్కలి రోడ్డు నుంచి కూర్మనాథపు రం వరకు రెండో కిలో మీటర్లు సిమెంట్ రోడ్డును అద్దంలా నిర్మించారు. రోడ్డు అందుబాటులోకి రావడంతో ఈ ప్రాంతీయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

–సారవకోట

నరసన్నపేట బరిలో ఏడుగురు అభ్యర్థులు

● బ్యాలెట్‌లో మొదటి పేరుగా కృష్ణదాస్



టెక్కలి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థుల తుది జాబితాతో పాటు గుర్తులను కేటాయిస్తున్న ఎన్నికల పరిశీలకుడు సందీప్‌కుమార్, ఆర్వో నూరుల్ కమర్

నరసన్నపేట: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీలో ఏడుగురు అభ్యర్థులు నిలిచారు. నామినేషన్ల పరిశీలన అనంతరం ఎనిమిది మంది మిగిలారు. సోమవారం నామినేషన్ల విత్‌డ్రా జరిగింది. బహుజన పార్టీ తరఫున నామినేషన్ వేసిన గోకర్ల సింహాచలం తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో ఏడుగురు పోటీలో ఉన్నారు. వీరికి నిబంధనల మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మోహనరావు వరుస క్రమాన్ని కేటాయించారు. దీంట్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్‌కు వరుస క్రమంలో మొదటి స్థానం వచ్చింది. అలాగే కాంగ్రెస్ తరఫున మంత్రి నరసింహమూర్తి, టీడీపీ అభ్యర్థిగా బగ్గు రమణమూర్తి, నవరంగ కాంగ్రెస్ పార్టీ తరఫున కాయ కామేశ్వరి, జైభారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా చీపురు రవి, ఇండిపెండెంట్లుగా బోర వెంకట సత్యేంద్ర నాథ్, మైలపల్లి జగదీష్ ఉన్నారు.

టెక్కలిలో ఏడుగురు అభ్యర్థులు

టెక్కలి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారంతో నామినేషన్ల ఉపసంహరణ పర్వం ముగిసింది. టెక్కలి నియోజకవర్గంలో పిరమిడ్ పార్టీకి చెందిన బొమ్మాళి తిరుపతిరావు తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. టెక్కలి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో ఎన్నికల పరిశీలకుడు సందీప్‌కుమార్, రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ సమక్షంలో అభ్యర్థుల తుది జాబితాను ఖరారు చేశారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌తో కలిపి మొత్తం ఏడుగురు బరిలో నిలిచారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థుల ప్రతినిధులు హాజరు కాగా, అభ్యర్థుల జాబితాలను, వారికి కేటాయించిన గుర్తుల వివరాలను వెల్లడించారు. జాబితాలో సీరియల్ నంబర్ నాలుగులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌ను కేటాయించారు. టీడీపీ నుంచి కె.అచ్చెన్నాయుడు, కాంగ్రెస్ నుంచి కిల్లి కృపారాణి, బీఎస్పీ నుంచి చింతాడ శ్రీనివాసరావు, జై భారత్ నేషనల్ పార్టీ నుంచి బైపల్లి పరమేశ్వరరావు, కూటమి రెబల్ అభ్యర్థిగా బీజేపీకి చెందిన అట్టాడ రాజేష్ స్వతంత్ర అభ్యర్థిగా, మరో స్వతంత్ర అభ్యర్థి గెడ్డవలస రాము అభ్యర్థులుగా బరిలో నిలిచారు. వీరిలో అట్టాడ రాజేష్‌కు గాజు గ్లాసు గుర్తులను కేటాయించారు. గాజు గ్లాసు కేటాయింపుపై టీడీపీ నాయకులు అభ్యంతరం చెప్పగా.. ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ వారికి క్లారిటీ ఇచ్చారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పరిశీలకుడు ఆరా

టెక్కలి నియోజకవర్గంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను చెప్పాలని ఎన్నికల పరిశీలకుడు సందీప్‌కుమార్ అన్నారు. టెక్కలి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థుల తుది జాబితా ప్రకటన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రశాంత ఎన్నికలే తమ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా ఎక్కడైనా పోలింగ్ బూత్‌లు రిగ్గింగ్‌లకు అవకాశం ఉంటే తక్షణమే ఆర్‌ఓ, తమకు ఫిర్యాదు చేయాలన్నారు. 90324 23131 నంబర్‌కు సమాచారం అందజేయాలన్నారు. అలాగే ఈవీఎంలు తెరిచే క్రమంలో 24 గంటల మునుపు అభ్యర్థులకు సమాచారం అందజేస్తామని సందీప్‌కుమార్ పేర్కొన్నారు.

మేనిఫెస్టోపై విస్తృతంగా ప్రచారం చేయాలి

● వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజూ



సమావేశానికి హాజరైన కార్యకర్తలు

టెక్కలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపకల్పన చేసిన 2024 మేనిఫెస్టోపై విస్తృతంగా ప్రచారం చేయాలని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్ కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల స్థాయి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2019 ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్ రూపకల్పన చేసిన మేనిఫెస్టో చరిత్ర సృష్టించిందన్నారు. ఇప్పుడు అమలు చేసిన మేనిఫెస్టోతో ప్రజలకు మరింత లబ్ధి కలుగుతోందని చెప్పారు. ప్రతీ గ్రామంలో మేనిఫెస్టోపై విస్తృతంగా అవగాహన కల్పించి ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించే విధంగా పనిచేయాలన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు టి.కిరణ్, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్ పాల్గొన్నారు.

ఉమారుద్రుడికి విశేష పూజలు



శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని గుడివీధిలో ఉమారుద్ర కోటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి, చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, పూజలు, విశేష హారతులు ఇచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

చంద్రబాబు హామీలను నమ్మవద్దు

- మేనిఫెస్టోతో అన్నివర్గాలకు మేలు
- టెక్కలి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్
- పలు గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

ప్రచార పర్వం

కోటబొమ్మాళి: ఎన్నికల నేపథ్యంలో ప్రజలను మభ్యపెట్టేందుకు టీడీపీ నాయకుడు చంద్రబాబు ఇస్తున్న మోసపూరిత హామీలను నమ్మవద్దని ప్రజలకు టెక్కలి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ విజ్ఞప్తి చేశారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో తమను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టో తో అన్నివర్గాల ప్రజలు మేలు చేకూరుతోందన్నారు. కోటబొమ్మాళి మండలంలోని జియ్యన్నపేట, చిన్నసాన, గుడివాడ, రామేశ్వరం, కొత్తపల్లి, సరియాపల్లి, యరకయ్యపేట, కురుడు, చౌదరికొత్తూరు, దంత, దాసరిపేట, కమలనాభపురం, మహసా హెబ్‌పేట,సింహాద్రిపురం, తాటిపర్తి,గోపాలపురం, నీలంపేట, కూర్మనాథపురం, పట్టుపురం, మణినాగేశ్వరపురం, సోమనాథపురం, బోరుమజ్జిపాలెం, కిష్టుపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని సోమవారం ముమ్మరంగా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం జగన్ అమలు చేయడం ద్వారా అన్నివర్గాలకు మేలు జరిగిందన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చంద్రబాబు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. ఎన్నికల వేళ మళ్లీ తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేసేందుకు దొంగహామీలను గుప్పిస్తున్నారని వాటిని నమ్మవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, పార్టీ నాయకులు అన్నెపు రామారావు, దుక్క రామకృష్ణ, రొక్కం సత్యన్నారాయణ, పేడాడ వెంకటరావు, సుంకరి జనార్దన, మెట్ట సింహాచలం, గురువెల్లి కేశవరావు, రెడ్డి లక్ష్మణ, పంకు రాము, బొమ్మాళి రాము, అల్లు కల్యాణీ, బగాది దివాకర్, పి.సత్యం, పట్నాన శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ బొడ్డు వెంకటరమణ, మండల విప్ బొడ్డు అప్పన్న, కోత చిన్నారావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు ఉన్నారు.



చిన్నసానలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్

టీడీపీవి మోసపూరిత హామీలు



నరసన్నపేట: కొబగాంలో వేతనదారులతో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

నరసన్నపేట: టీడీపీ మోసపూరిత హామీలను ఇస్తుందని.. నమ్మి మోసపోవద్దని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని కామేశ్వరిపేట, కొబగాం, చోడవరం, గెడ్డవానిపేట, కొత్తపోలవలస గ్రామాల్లో ఉపాధి వేతనాదారులతో మాట్లాడారు. సీఎంగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తేనే ఇప్పుడు అమలవుతున్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయని అన్నారు. అధికారం కోసం టీడీపీ నాయకులు సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని.. వాటిని నమ్మవద్దని కోరారు. 2014 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏవీ అమలు చేయని విషయాన్ని గుర్తు చేసుకోవాలని అన్నారు. నరసన్నపేట ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్‌గా, ఎంపీగా పేడాడ తిలక్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈయన వెంట పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



నరసన్నపేట పోస్టాఫీసు రోడ్డులో ప్రచారం చేస్తున్న శ్రావణి

నరసన్నపేట: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని నరసన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ కోడళ్లు శ్రావణి, గ్రీష్మలు ఓటర్లను కోరారు. నరసన్నపేట పంచాయతీ పరిధి కృష్ణానగర్, పోస్టాఫీస్ రోడ్డు, కొత్త వంశధార నగర్, కుమ్మరివీధుల్లో సోమవారం ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి ఓట్లను అభ్యర్థించారు.

మేలు చేసిన పార్టీకి ఓటు వేయండి



నందిగాం: పాలవలసలో ప్రచారం చేస్తున్న పేరాడ భార్గవి తదితరులు


నందిగం: రానున్న ఎన్నికల్లో ప్రజలకు మేలు చేసిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేయాలని నందిగాం జెడ్పీటీసీ సభ్యురాలు పేరాడ భార్గవి కోరారు. ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్న పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్‌లను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని పాలవలస, సుభద్రాపురం, పెద్దలవునిపల్లి తదితర గ్రామాల్లో పలువురు నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఆమె వెంట ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, పూడి ఆశారాణి, కింతల ధర్మారావు, తుంగాన శాంతారావు, కణితి గిరి, కణితి నారాయణమూర్తి, అక్కురాడ లోకనాధం, అంబోడి విష్ణు, శంబాన దాలయ్య, కవిటి వీరన్న, పోలాకి మోహనరావు, అట్టాడ శ్రీనివాస్, బి.సోమేశ్వరరావు, ఎర్రా చక్రవర్తి, ఎల్.ధనరాజ్, పి.అచ్చయ్య ఉన్నారు.

తిలక్, శ్రీనివాస్‌లను గెలిపించండి



నందిగాం: బెజ్జిపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి తదితరులు

నందిగాం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున ఎంపీగా, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్‌లను గెలిపించాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కోరారు. బెజ్జిపల్లి, కర్లపూడి గ్రామాల్లో నాయకులతో కలిసి ప్రచారం చేపట్టారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. మాజీ ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, పార్టీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, మాదిన గోపాలక్రిష్ణ, తమిరె బలరాం, తమిరె రాజు ఉన్నారు.



టెక్కలి: భగవాన్‌పురంలో ప్రచారం చేస్తున్న నాయకులు

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి: కృష్ణదాస్



సారవకోట: బద్రిలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న ధర్మాన కృష్ణదాస్

సారవకోట: సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని నరసన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ కోరారు. మండలంలోని బద్రి, గోపినాధపురం, లక్ష్మీపురం, ఉప్పరపేట, బైదలాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువ చేశామన్నారు. సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే మరోసారి ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

ఆయనతో పాటు పార్టీ నాయకులు ధర్మాన రామలింగంనాయుడు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, బద్రి ఎంపీటీసీ సభ్యుడు మెండ బాలచంద్రరావు నాయుడు, సర్పంచ్‌లు బాడాన కృష్ణారావు, బాబూరావు, షణ్ముఖరావు, పార్టీ నాయకులు మెండ సూర్యనారాయణ, కూన అప్పన్న, పొన్నాన హరి, జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, నిక్కు రాజశేఖర్, పల్లి కృష్ణారావు తదితరులున్నారు.

పేదల సంక్షేమమే జగన్ ధ్యేయం



జలుమూరు: అల్లాడపేట ప్రచారంలో కృష్ణదాస్

జలుమూరు: పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైఎస్సార్‌సీపీ నరసన్నపేట అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్వర్ణయుగం లాంటి పాలన కోసం మరోసారి ఆయనకు ప్రజలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అల్లాడపేట, అల్లాడ, రామదాసుపేట గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గడిచిన ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో పారదర్శక పాలన సాగిందన్నారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి గ్రామస్థాయిలోనే ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేశామన్నారు. ఎన్నికల నేపథ్యంలో టీడీపీ ఇస్తున్న హామీలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ధర్మాన రామదాస్ నాయుడు, ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, అల్లాడ పీఏసీఎస్ అధ్యక్షుడు కనుసు సీతారాం, ఎంపీటీసీ సభ్యుడు ఎం.అరుణమ్మ, భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కనుసు సీతారాం, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, మండల సలహాదారు పైడి విఠలరావు, సర్పంచ్‌లు కల్యాణం చిన్నమ్మడు, కల్యాణం శ్రీనువాసరావు, బూర్లి అసిరమ్మ, పార్టీ ప్రధాన కార్యదర్శి జీవీ రమణి, సోషల్ మీడియా కన్వీనర్ బొల్ల హేమరాజు, పీఏసీఎస్ అధ్యక్షులు పి.రాజప్పలనాయుడు, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షులు దామ మన్మథరావు, సచివాలయాల ఇన్‌చార్జి ధర్మాన జగన్, బుక్కా లక్ష్మణరావు, వెలమల అసిరినాయుడు, వాన నాగేశ్వరరావు, దుంగ ప్రసాద్, మూకళ్ల సత్యం, రమణమూర్తి ఉన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

టెక్కలి: మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్ గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. భగవాన్‌పురం, చింతలగార తదితర గ్రామాల్లో నాయకులు ప్రచారం చేశారు. పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్‌కుమార్, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, నాయకులు పి.చంటి, పి.సిమ్మన్న, బి.తులసీరావు,ఎన్.సాబతో, బి.డిల్లేశ్వర్రావు, ఆర్.మురళీరెడ్డి ఉన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీకి మద్దతుగా తీర్మానం



వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలుపుతున్న గ్రామస్తులు

పలాస: మండలంలో బ్రాహ్మణతర్లా మేజరు పంచాయతీలోని పొందరవీధి గ్రామస్తులు వైఎస్సార్ కాంగ్రెసు పార్టీకి మద్దతు పలికారు. ఈ మేరకు సోమవారం ఆ వీధిలో సమావేశమై ఏకగ్రీవ తీర్మానం చేశారు. పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీ దంతం వైకుంఠరావు సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెసు పార్టీకి మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కర్ర గంగాధరరావు, పొట్నూరు తారాక రామారావు, పొందర పూర్ణచంద్ర, పొందర జగబంధు, పొందర శ్రీను, పొందర రాము తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన అవసరం



ఈవీఎంల పనితీరుపై అవగాహన కల్పిస్తున్న ఆర్వో సుదర్శన్ దొర

ఇచ్ఛాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కోసం వినియోగించబోయే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం)లపై తప్పనిసరిగా అవగాహన ఉండాలని ఆర్వో బి.సుదర్శన్‌దొర సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న విలేజ్ సర్వేయర్లకు వీవీ ప్యాట్‌లు పనిచేసే విధానాన్ని సోమవారం తెలియజేశారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్లను పోలింగ్ కేంద్రంలో అమర్చడం వంటి విధానాన్ని వివరించారు.

వడదెబ్బతో ప్రాణహాని



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఆరోగ్య, వైద్యాధికారులు

వజ్రపుకొత్తూరు రూరల్: వడదెబ్బకు గురైన వ్యక్తులు మరణించే ప్రమాదం ఉంటుందని, ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని డిప్యూటీ డీఈఎంవో ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. ప్రస్తుతం వాతావరణంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలో సోమవారం వడదెబ్బపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో మండుతున్న ఎండలకు వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని, తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. శరీరంలో కలిగే మార్పులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎండల నుంచి ఉపశమనం కోసం అధిక శాతం నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, మంచి నీరు తాగాలని సూచించారు. అనంతరం వడదెబ్బతో కలిగే ప్రమాదం -నివారణ చర్యలపై గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి ఎ.తేజాశ్విత, సూపర్‌వైజర్ చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశం నేడు

కాశీబుగ్గ: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పలాస-కాశీబుగ్గ మున్సిపల్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఎన్నికల బరిలో తొమ్మిది మంది అభ్యర్థులు

ఇచ్ఛాపురం రూరల్: నామినేషన్ల ఉప సంహరణ ఘట్టం సోమవారంతో ముగిసింది. నామినేషన్లను అభ్యర్థులు ఉప సంహరించుకోకపోవడంతో వివిధ రాజకీయ పార్టీల నుంచి ఐదు మంది, నలుగురు స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలిచారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.సుదర్శన్‌దొర తెలిపారు.

అభ్యర్థి	పార్టీ	గుర్తు
అశోక్ బెందాళం	టీడీపీ	సైకిల్
పిరియా విజయ	వైఎస్సార్ సీపీ	సీలింగ్ ఫ్యాన్
బిసాయి వేదవర	బీఎస్పీ	ఏనుగు
మసుపత్రి చక్రవర్తిరెడ్డి	కాంగ్రెస్	హస్తం
బడ్డి ముఖలింగం	బీసీవైపీ	గన్నా కిసాన్
విశ్వనాథం లాబాల	జైభీమ్	కోటు
మురపాల లక్ష్మీ	ఇండిపెండెంట్	నగ్రిక్
సుగ్గు చక్రవర్తి	ఇండి పెండెంట్	ఉంగరం
సూర్యవర ప్రసాదరావు జన్నెల	ఇండి పెండెంట్	కొబ్బరితోట

చేయూతనిచ్చి.. చేదోడుగా నిలిచి!





- చేతివృత్తిదారులకు అండగా జగనన్న చేదోడు పథకం
- ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున నాలుగేళ్లలో రూ.40 వేలు జమ
- జిల్లాలో 15,059 మందికి రూ.15.09 కోట్ల మేర లబ్ధి
- ఆనందంలో రజకులు, నాయీబ్రాహ్మణులు, టైలర్లు

పాతపట్నం: ఏళ్ల తరబడి ఆదరణకు నోచుకోని చేతి వృత్తిదారుల జీవితాల్లో రాష్ట్ర ప్రభుత్వం వెలుగులు నింపుతోంది. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు జగనన్న చేదోడు పథకం కింద రజకులు, నాయీ బ్రాహ్మణులు, టైలర్లకు ఏడాదికి రూ.10 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన సమయంలో రెండేళ్లు కరోనాతో వివిధ ప్రాంతాల్లో కర్ఫ్యూ, లాక్‌డౌన్‌తో జనజీవనం స్తంభించిన సందర్భంలోనూ నిరాటంకంగా సాయం అందిస్తూ ఆసరాగా నిలిచింది. 2020 జూన్ 10న జగనన్న చేదోడు పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతల్లో జిల్లాలో 15,059 మంది లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల్లో రూ.15,059 కోట్లు జమ చేసింది. రజకులు వారి కుల వృత్తికి అవసమైన డ్రమ్ములు, ఇస్త్రీ పెట్టెలు, బొగ్గులు తదితర సామగ్రి.. టైలర్లు, నాయీ బ్రాహ్మణులు వారికి అవసరమైన మెటీరియల్‌ను కొనుగోలు చేసి ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు.

కేటగిరీ	లబ్ధిదారులు	జమ చేసిన నిధులు
రజకులు	6,398	రూ.6,39,08,000
నాయీ బ్రాహ్మణులు	2,710	రూ.2,71,00,000
టైలర్లు	5,956	రూ.5,95,06,000

నియోజకవర్గాల వారీగా...

నియోజకవర్గం	లబ్ధిదారులు	జమ చేసిన నిధులు
ఆమదాలవలస	2,210	రూ.2,21,10,000
నరసన్నపేట	2,172	2,17,02,000
పలాస	1,340	1,34,00,000
ఇచ్ఛాపురం	1,610	1,61,00,000
ఎచ్చెర్ల	2,210	2,21,00,000
పాతపట్నం	1,590	1,59,00,000
టెక్కలి	1,808	1,80,08,000
శ్రీకాకుళం	2,235	2,23,05,000

పెట్టుబడి సమస్య తీరింది



గతంలో పండగ సమయంలో టైలరింగ్ సామగ్రి, ఇతర మిషనరీ కొనుగోలుకి పెట్టుబడి సమస్యలు ఉండేవి. అప్పులు తీసుకుని చేసే వాళ్లం. జగనన్న చేదోడుతో పెట్టుబడి సమస్య తీరింది. నాలుగేళ్లు ఏటా రూ.10 వేలు నా బ్యాంకు ఖాతాలో పడుతోంది.

– మీసాల సింహాచలం, టైలర్, చాపర గ్రామం, మెళియాపుట్టి మండలం

వృత్తికి ప్రాణం పోశారు



నేను పాతపట్నంలో సెలూన్ షాపు నడుపుతున్నారు. నాయీ బ్రాహ్మణులు వృత్తిని వీడి చాలా మంది ఇతర పనులకు వెళ్తున్నారు. ఇలాంటి సమయంలో నాలుగేళ్లుగా అందిస్తున్న చేదోడు సాయం ఎంతో మేలు చేస్తోంది.

– మల్లెడ మురళీ, సీతారాంపల్లి, పాతపట్నం మండలం

ఆనందంగా ఉంది..



పాతపట్నం బస్‌స్టాండ్ వద్ద లాండ్రీ షాపు పెట్టి జీవనం చేస్తున్నాను. రజకులకు మదుపులకు ఇబ్బంది లేకుండా సీఎం చూసుకుంటున్నారు. ఏడాదికి రూ.10 ఖాతాలో జమవుతున్నాయి.

–గొరుశెట్టి సోమేష్, శివశంకర్ కాలనీ–4, పాతపట్నం

మ్యానిఫెస్టోలో పేదలకు పెద్దపీట



కవిటి: బెలగాంలో ప్రచారం నిర్వహిస్తున్న పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ

కవిటి: రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం నవరత్నాలు ప్లస్ పేరుతో వైఎస్సార్‌సీపీ తీసుకొచ్చిన మ్యానిఫెస్టోలో పేదలకు పెద్దపీట వేయడం జరిగిందని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ అన్నారు. హోరు గాలి, జోరువానను సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి ఆర్.బెలగాంతో పాటు హేమ్లెట్ గ్రామాలు, జమేదారుపుట్టుగ, కరాపాడుల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల సంగ్రామంలో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మ్యానిఫెస్టోలోని అంశాలను ఇంటింటికీ తిరిగి వివరించారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, కృష్ణారావు, ఎస్.బాబూరావు, వై.నీలయ్య, పి.నీలాచలం, ఎం.లచ్చయ్య, నర్తు జగన్నాథరావు, మద్దిలి ఈశ్వరరావు, గిరి, నర్తు అశోక్, తులసీదాస్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

'గెలుపే లక్ష్యంగా పని చేయాలి'

ఇచ్ఛాపురం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా నాయకులంతా కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి కోరారు. మున్సిపాలిటీ పరిధి 1, 2, 3, 5, 6, 11, 12, 13 వార్డుల గృహ సారథులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా రంజక పాలన సాగించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనను ప్రజలకు వివరించి, ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, పిలక సంతు, పి.కోటి, బి.త్రినాథ్, షఫీ, కిరణ్ బెహరా తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరులో ప్రచారం నేడు

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గంలోని వజ్రపుకొత్తూరు మండలంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సీదిరి అప్పలరాజు ప్రచార కార్యక్రమం మంగళవారం జరుగుతుందని మంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి సోమవారం ఒక ప్రకటన విడుదలైంది. ఉదయం 9 గంటలకు పూండి పట్టణం, గోవిందపురం పంచాయతీ, సాయంత్రం 4 గంటలకు కంబాలరాయుడుపేట పంచాయతీ పరిధి గ్రామాలు, సాయంత్రం 5 గంటలకు ఉద్దానం గోపీనాథపురం పంచాయతీ పరిధి, సాయంత్రం 7 గంటలకు పెద్దమురహరిపురం పంచాయతీ పరిధిలో ప్రచారం జరుగుతుందని తెలిపారు.

కిడ్నీ వ్యాధితో యువకుడు మృతి



జోగారావు(ఫైల్)

కాశీబుగ్గ: పలాస మండలం బొడ్డపాడు గ్రామానికి చెందిన మద్దిల జోగారావు (36) అనే యువకుడు కిడ్నీ వ్యాధితో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే బొడ్డపాడు పెద్దవీధికి చెందిన మద్దిల లచ్చయ్య, పాపమ్మల పెద్ద కుమారుడు మద్దిల జోగారావు గత మూడు సంవత్సరములుగా కిడ్నీవ్యాధితో బాధపడుతున్నాడు. అప్పటినుంచి డయాలసిస్ చేసుకుని జీవిస్తున్న ఆయనకు ఒక్కసారిగా రెండు కిడ్నీలు పాడయ్యాయి. దీంతో ఆదివారం అర్ధరాత్రి తీవ్ర అస్వస్థతకు గురై మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

గుడ్ మార్నింగ్ రాజపురం



రాజపురం బస్టాండ్‌లో టీ తాగుతున్న పిరియా విజయ



ములక్కాయలు కొంటున్న ఎమ్మెల్యే అభ్యర్థి విజయ

కవిటి: మండలంలోని రాజపురంలో ఆదివారం రాత్రి పల్లెనిద్ర చేసిన ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ సోమవారం గుడ్ మార్నింగ్ రాజపురం కార్యక్రమం చేపట్టారు. అక్కడే బ్రష్ చేసి స్థానిక టీస్టాల్ వద్ద ఆమె టీ తాగారు. టీకొట్టు యజమానితో స్థానిక పరిస్థితులపై ముచ్చటించారు. అలా ప్రయాణిస్తున్న మార్గంలో డైలీ మార్కెట్‌లో మునగకాయలు అమ్ముతున్న ఓ మహిళతో పిరియా విజయ మమేకమయ్యారు. అనంతరం వీధుల్లో తిరుగుతూ మహిళలను పలకరించారు. అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, ట్యాబుల పంపిణీ తదితర పథకాలపై బాలికలకు పలు ప్రశ్నలు వేసి వారి అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు.



విద్యార్థినులతో ముచ్చటిస్తున్న దృశ్యం

మే నెల పింఛన్లు బ్యాంక్ ఖాతాల్లో జమ



ఇచ్ఛాపురం రూరల్: సూచనలిస్తున్న ఎంపీడీవో రాజేంద్రప్రసాద్

ఇచ్ఛాపురం: జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మే నెలలో లబ్ధిదారులకు అందించే పింఛన్లు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నట్లు మున్సిపాల్ కమిషనర్ ఎస్.రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. లబ్ధిదారుల ఆధార్‌కార్డు అనుసంధానం అయిన బ్యాంక్ ఖాతాలో పింఛన్ సొమ్ము జమ కానుందని, అలా జమ కాకపోతే వార్డు అడ్మిన్ లేదా వెల్ఫేర్ సెక్రటరీ నేరుగా లబ్ధిదారుల ఇంటికి వచ్చి పింఛన్ అందిస్తారని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగరాదని సూచించారు.

ఇచ్ఛాపురం రూరల్: ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం మే నెలకు సంబంధించి బ్యాంకు ఖాతాలు ఉన్న పింఛన్‌దారులకు నగదు బదిలీ ద్వారా నేరుగా ఖాతాల్లోకి సొమ్ము జమ చేయడం జరుగుతుందని ఎంపీడీవో వైవీ రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. ఈ మేరకు తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో సోమవారం సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. బ్యాంక్ అకౌంట్ ఆధార్‌తో మ్యాప్ అయిన లబ్ధిదారులను గుర్తించాలని, అటువంటి వారి వివరాలను గ్రామ సచివాలయాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. బ్యాంకు ఖాతాలు లేని వారు, దివ్యాంగులు, వయోవృద్ధులు, నడవలేక వీల్‌చైర్‌కు పరిమితమైన వారికి సచివాలయ ఉద్యోగులు ఇంటికే వెళ్లి పింఛన్లు అందజేయాలన్నారు.

ఖర్చులు పారదర్శకంగా చూపించాలి



అభ్యర్థులతో మాట్లాడుతున్న ఆర్వో సుదర్శన్‌దొర

ఇచ్ఛాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల ప్రచారం, కరపత్రాల ముద్రణ, ఇతరత్రా ఖర్చులను పారదర్శకంగా చూపించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.సుదర్శన్ దొర అన్నారు. సోమవారం నామినేషన్ల విత్ డ్రా సందర్భంగా పోటీలో ఉన్న తొమ్మిది మంది ఎమ్మెల్యే అభ్యర్థులు, వారి అనుచరులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పోటీలో ఉన్న ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. కార్యక్రమంలో ఇచ్ఛాపురం తహసీల్దార్ ఎం.భాస్కర అప్పారావు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో విస్తృత ప్రచారం

- సమస్యలు తెలుసుకున్న మంత్రి సీదిరి
- చేసిన అభివృద్ధి చూపిస్తూ ప్రజలతో మమేకం



జెన్నాసాయిలో మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు



తుషరాడలో గిరిజనులతో మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

పలాస/కాశీబుగ్గ: పలాస మండలంలోని మారుమూల ప్రాంతం అయినటువంటి లొత్తూరు గిరిజన పంచాయతీలోని 12 చిన్న చిన్న గిరిజన గూడేంలలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సోమవారం పర్యటించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. లొత్తూరు పంచాయతీలోని చిన పల్లియా, లొత్తూరు, పెద్దగంతరు, తుషరాడ, జెన్నాసాయి తదిర గ్రామాల్లో పర్యటించారు. గతంలో ఎవ్వరూ అడుగుపెట్టని ప్రాంతం, ఒకప్పుడు నిషిద్ధ నక్సల్స్ గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. మారుమూల గ్రామాలకు తామే రోడ్లు వేశామని ఆ రోడ్లును చూపించారు. అంతేకాకుండా మంచి నీటి కుళాయిలను సైతం ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. మరింత అభివృద్ధి కావాలంటే వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ తరుపు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, ఎంపీగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. తెలుగుదేశం అభ్యర్థి గౌతు శిరీషాకు ఈ గ్రామాలు తెలుసా అని ఎద్దేవా చేశారు. మీ సాధక బాధలను తీర్చే నాయకుడు సీదిరి అప్పలరాజేనని వివరించారు. లొత్తూరు పంచాయతీ తర్వాత రెంటికోట, అల్లుకోల పంచాయతీల్లో సాయంత్రం పర్యటించి తన ఎన్నికల ప్రచారాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పెద్ద ఎత్తున మహిళలు మంగళ హారతులతో ఆశీర్వదించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ, ఉంగ సాయికృష్ణ, జేసీఎస్ కన్వీనర్ దువ్వాడ రవి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు హనుమంతు వెంకటరావు, జెడ్పీటీసీ మచ్చ రత్నాలు, మచ్చ ధనరాజు, మందస క్లస్టర్ ఇన్‌చార్జి బృందావన, లండ కోదండరావు, బొడ్డు సుధాకర్, జి.మోహనరావు, లొత్తూరు సర్పంచ్ సీమోన్, మాజీ ఎంపీటీసీ సవర సురంగి, శాసనపురి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.



లొత్తూరులో గిరిజనులతో మాట్లాడుతున్న దృశ్యం

ఘనంగా పాఠశాల స్వర్ణోత్సవాలు



మాట్లాడుతున్న ఎంఈవో అప్పారావు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని పూర్ణాటకం ప్రాథమిక పాఠశాల స్వర్ణోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి కురమాన అప్పారావు మాట్లాడుతూ మౌలిక వసతులు లేని సర్కారు బడిలో చదువులు ప్రారంభించిన పూర్వ విద్యార్థులు, నేడు ఉన్నత స్థాయిలో ఉండడం సంతోషకరమన్నారు. 1974 సంవత్సరంలో ప్రారంభించిన ఈ సర్కారు బడి 50 వసంతాలు పూర్తి చేసుకోవడం గర్వకారణమని టెక్కలి ఐతమ్ ఇంజినీరింగ్ కళాశాల డీన్, పూర్వ విద్యార్థి ప్రొఫెసర్ దూడ విష్ణుమూర్తి అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు గతంలో పనిచేసిన పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. హెచ్ఎం ఎం.నిమ్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పూర్వ విద్యార్థులు అలరించారు.

'ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపిద్దాం'



కొల్లూరులో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కంచిలి: మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎమ్మెల్యేగా పిరియా విజయను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిద్దామని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షిలు పిలుపునిచ్చారు. మండలంలోని కొల్లూరు పంచాయతీ పరిధి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు కొల్లూరు, అరవసరియాపల్లి, కర్తలి, సిర్తలి, గుండాం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, స్థానిక నేతలు పైల లక్ష్మీనారాయణ, పైల గణేష్, గేదెల దాలయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ కొల్లి ఈశ్వరరావు, దుర్గాసి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

'వైఎస్సార్‌సీపీని ఆదరించండి'



బారువలో ప్రచారం చేస్తున్న దృశ్యం

సోంపేట: రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించాలని జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద పిలుపునిచ్చారు. మండలంలోని రుషికుద్ద, బారువ మేజర్ పంచాయతీ పరిధిలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ వేతనదారులతో మాట్లాడారు. ఈ ఐదేళ్లలో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. మరోసారి అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న టీడీపీని నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో బారువ సర్పంచ్ యర్ర రజని, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, రుషికుద్ద నాయకులు సంది రాజు, ధర్మారావు, తిరుపతిరెడ్డి, దున్న మాధవరావు పాల్గొన్నారు.



రుషికుద్దలో ఉపాధిహామీ వేతనదారులతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ తడక యశోద